

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం, బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాయింట్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ ఎడెల్లి సాయికిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ, బిల్లు కుల గణన తదితర అంశాలపై చర్చించారు. నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

హైదరాబాద్

బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

'తప్పుల తడకగా కులగణన నివేదిక'



● తెలంగాణ ప్రజారాజ్యం రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదిక తప్పుల తడకగా ఉందని, బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికి కుట్రలో భాగమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కాపాడుకునేందుకే అగ్రవర్ణాల జనాభాను పెంచి చూపారని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 తెలంగాణ జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా మూడు కోట్ల 70 లక్ష లు ఉండగా దానిలో బీసీ జనాభా కోటి 84 లక్షలుగా చూపించారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదికలో బీసీ జనాభా కోటి 64 లక్షలుగా తగ్గించి చూపారని ఆరోపించారు. జనాభా తగ్గిందని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని, బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

హైడ్రా ప్రత్యేక నిఘా

● అర్ధరాత్రి వేళ చెరువుల్లో మట్టి నింపుతున్న భూకబ్జాదారులు

● కేసులు పెట్టిన హైడ్రా

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైడ్రా పనితీరుతో ల్యాండ్ గ్రాబర్స్, భూకబ్జాదారుల గుండెల్లో గుబులు రేపుతోంది. ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్న హైడ్రా ముఖ్యంగా పార్కులు, చెరువులు, కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడుతోంది. 2024, జులై 19న హైడ్రా ఏర్పడింది, దాన్నే డెండ్ లైన్‌గా తీసుకున్నారు. అప్పటి నుంచి ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 6వేలకుపైగా ఫిర్యాదులు హైడ్రాకు అందాయని సమాచారం. ఇందులో అనధికార నిర్మాణాలపైనే ఎక్కువగా ఫిర్యాదులున్నాయి. ఇదిలావుండగా హైడ్రా కాపాడిన చెరువులను సైతం ల్యాండ్ గ్యాబర్స్ వదలడం లేదు.





హైడ్రా రక్షించిన చెరువులు, పార్కులను సైతం వదలడం లేదు

హైడ్రా పనితీరుతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై చర్చ జరుగుతోంది. అధిక సంఖ్యలో ప్రజలకు అవగాహన వచ్చింది. దాంతో భూకబ్జాదారులు హైడ్రాపై తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్నారు. మరికొందరు ల్యాండ్ గ్యాబర్స్ రాత్రిరాత్రే చెరువులు, కుంటలను మట్టితోనింపి ఇక్కడ చెరువు, కుంటలనే మాయం చేస్తున్నారు. కొందరైతే హైడ్రా రక్షించిన చెరువులు, పార్కులను సైతం వదలడం లేదు. రాత్రి రాత్రే లారీలు, జేసీబీలతో మట్టిని నింపి చదును చేస్తున్నారు.

శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ

హైడ్రాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి పెద్దఎత్తున బాధితులు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. నగరంలో కొన్ని చెరువులు మాయం అయితే మరికొన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి పెరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఫిర్యాదులను స్వయంగా స్వీకరిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ వాటిల్లో కొన్ని ఫిర్యాదులను ఇరిగేషన్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్నారు. ఎన్ఆర్ఎస్‌సీ ఇమేజీలు, గ్రామాలకు చెందిన మ్యాప్స్‌లతో, రెవెన్యూ రికార్డులతో పరిశీలిస్తున్నారు. త్వరలో శాస్త్రీయ పద్ధతుల్లో చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారించే అవకాశం ఉంది.

చెరువుల్లో మట్టి పోస్తున్న లారీల సీజ్

ఓవైపు ఎంతో కష్టపడి ప్రభుత్వ భూములను, చెరువులను, పార్క్‌లను హైడ్రా రక్షిస్తుంటే మరో దిక్కు తిరిగి వాటిని స్వాధీనం చేసుకునేందుకు అక్రమార్కులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారిపై హైడ్రా బృందాలు ప్రత్యేక నిఘా వేశాయి. ఇందులో భాగంగానే సోమవారం చెరువుల్లో మట్టి పోస్తున్న లారీలను హైడ్రా 'డీఆర్ఎఫ్' బందాలు పట్టుకున్నాయి. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉందాసాగర్ చెరువులో మట్టిపోస్తున్న 4 టిప్పర్లను డీఆర్ఎఫ్ బందాలు అర్ధరాత్రి పట్టుకున్నాయి. పోసిన మట్టిని చెరువులోకి జరిపి చదును చేస్తున్న జేసీబీను కూడా సీజ్ చేశారు. వీటిని బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన హైడ్రా బృందాలు, బాధ్యులపై కేసులు పెట్టారు. పేట్ బషీరబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి(సమర్ కుంట) చెరువులో మట్టి పోస్తున్న టిప్పర్ లారీని హైడ్రా 'డీఆర్ఎఫ్' బందాలు సోమవారం రాత్రి పట్టుకున్నాయి. ఈ టిప్పర్ లారీని పేట్ బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలలో మట్టి, గహసంబంధ వ్యర్థ పదార్థాలు అక్రమంగా పోసే వారిపై హైడ్రా ప్రత్యేక నిఘా వేసింది.

'ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో ఎంఎస్‌కే హెల్త్ టెక్నాలజీ సేవలు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారత్‌లో ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్‌కేర్‌లో విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో డేటా ఆధారిత మస్క్యులోస్కెలెటల్ (ఎంఎస్‌కే) హెల్త్ టెక్నాలజీని తమ సేవలతో అనుసంధానం చేయనున్నట్లు ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ పగిడిమర్రి నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా ప్రతిష్టాత్మక నార్డిక్ హెల్త్ ఫిన్‌లాండ్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుని ఎంఎస్‌కే హెల్త్ టెక్నాలజీ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెన్నెముక, భుజం, తుంటి, మోకాలి ఆరోగ్యం కోసం అత్యాధునిక బయో మెకానికల్ ఆప్టిమైజ్ వ్యాయామ చికిత్స పరికరాలు హైదరాబాద్‌లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ (సీఎస్ఎస్‌హెచ్)లో అందుబాటులో ఉంటాయన్నారు. ఇది సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాబోయే మొట్ట మొదటి స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అని తెలిపారు. అత్యాధునిక వెన్నెముక, క్రీడా ఆరోగ్య సంరక్షణకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత పెంచడానికి సిద్ధంగా ఉందన్నారు.

బీసీ కులగణన సర్వేను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల హర్షం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

బీసీ కులగనన సర్వేను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని టీపీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం గౌలిగూడలో ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ.. బీసీల కులగణన సర్వేను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా తమ ప్రభుత్వం తరుణంలో అమలు కు అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లను శాలువాతో ఘనంగా సన్మానించిన టీఎన్జీవో ఈఎస్‌టీ యూనిట్ అధ్యక్షుడు అధ్యక్షులు తూముకుంట రాజు, సభ్యులు స్రవంతి, నిహారిక తదితరులు

ప్రజా ఏక్త పార్టీలో చేరిన సుభాష్ చంద్రబోస్ ముని మనవరాలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజాఏక్త పార్టీ యువతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పని చేస్తుందని జాతీయ అధ్య క్షులు బోనాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గౌలిగూడ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి ప్రజా ఏక్తా పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో హాలీవుడ్, తెలుగు సినీ నటుడు శ్రీ చరణ్, సుభాష్ చంద్రబోస్ ముని మనుమరాలు అంకిరాయ్‌లకు జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ యువతకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. అనంతరం అంకిరాయ్‌కీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియామక పత్రం అందజేశారు. సినీ నటుడు శ్రీ చరణ్‌కు రెండు తెలుగు రాష్ట్రాలకు సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ అధ్యక్షులు తమ మీద నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అన్నా నగర్ బస్తీ వాసుల ఇండ్లకు తహసీల్దార్ నోటీసులు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్‌లోని గాంధీనగర్ డివిజన్‌లో అన్నానగర్ బస్తీ ఇండ్లకు ముషీరాబాద్ మండలం తహసీల్దార్ నోటీసులు జారీచేశారని, ఆందోళన చెందిన బస్తీవాసులు తమకు న్యాయం చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్‌ను ఆశ్రయించారు. కార్పొరేటర్ సూచనల మేరకు మంగళవారం బస్తీ వాసులతో కలిసి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ముషీరాబాద్ మండలం తహసీల్దార్ రాణ ప్రతాప్ సింగ్‌ను కలిసి అన్నా నగర్ బస్తీలో నోటీసుల జారీపై సమీక్షించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ పేదలు నివసిస్తున్న స్థలం అర్బన్ సీలింగ్ లాండ్ పరిధిలో ఉందని, డబుల్ బెడ్ రూమ్‌లు కూడా అధికారులు గతంలో మంజూరు చేశారని అలాంటి స్థలంలో నివసిస్తున్న పేదలకు నోటీసులు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. బస్తీ వాసులు అక్కడే స్థిర నివాసులుగా ఉండేందుకు అర్హులున్నారు. అధికారులు పేదలకు న్యాయ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు గిరి, సురేష్, యేసు, అజ్మత్, రాజ్ కుమార్, సంధ్య రాణి, పూర్ణ, సుచిత్ర, వీరమని శివరాజ, బీజేపీ నేతలు సాయికుమార్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

● డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమంను విస్మరించిందని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ జాతీయ కన్వీనర్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ కో కన్వీనర్లు భారతి వెంకటేష్ గౌడ్ లు తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో మంత్రి నిర్మల సీతారామన్ వికలాంగులకు చోటు లేకుండా చేశారన్నారు. వికలాంగుల సమస్యలను మరోసారి విస్మరించినట్టుగా కనిపిస్తుందన్నారు. ఇటీవల ఢిల్లీలో వికలాంగుల సంక్షేమం జాతీయ అధికారిని కలిసి వికలాంగుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లిన మార్పు రాకపోవడంతో వికలాంగుల సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై మరో ఉద్యమం త్వరలోనే ఉంటుందని ఉద్యమ కార్యచరణను త్వరలో ప్రకటిస్తామని త్వరలో జరిగే వివిధ ఎన్నికల్లో తమ ఓటు హక్కు తో బుద్ధి చెబుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏండ్ల తరబడి జాతీయస్థాయిలో వికలాంగుల సమస్యల పై చిత్తశుద్ధి లేదని మరోసారి బయటపడిందన్నారు.

బీసీ కులగణనపై ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

● సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ కులగణనపై ప్రభుత్వం పునర్ సమీక్షించాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమాజ్ వాది పార్టీ ముఖ్య కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి హాజరై మాట్లాడుతూ కులగణ సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను తక్కువ చేయడం పట్ల అనుమానలను నివృత్తి చేసేవిధంగా ఉన్న సర్వే ఫలితాలను ప్రభుత్వం పునర్ సమీక్షించాలన్నారు. ఇక ఫిబ్రవరి నెలలో నిర్వహించబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలైన వరంగల్, నల్గొండ, ఖమ్మం అభ్యర్థిగా ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ రాజయ్యను, అదేవిధంగా ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిమ్మ తోట వెంకటేశ్వర్లుకు తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించామని తెలిపారు. అయోధ్యలో జరిగిన సంఘటన విషయమై ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి, చంపివేయడం పట్ల పూర్తి దర్యాప్తు జరిపి నేరస్తులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తాటికొండ రాజయ్య, నిమ్మతోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్స్ ట్యూషన్ స్ట్రాంగ్‌గా ఉంటే కాన్స్ ట్యూషన్ స్ట్రాంగ్‌గా ఉంటుందని అంటే అధ్యాపనం, రాజ్యాంగం సరిగ్గా ఉంటేనే దేశ భవిత బాగుంటుందని కొనియాడారు. యువతలో చైతన్యాన్ని తీసుకురావడానికి సమాజ్ వాది పార్టీ ఎల్లప్పటికీ చేయుతనిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నిలబడిన తమను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య, డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాయకులు అక్కల బాబుగౌడ్, రిజ్వాన్, వాజిద్, జానంపేట రాములు, మీరజ్ మెహలా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మరోమారు మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

● బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ జనాభాలో దాదాపు 80శాతం ఉన్న బీసీలను బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించి మరోమారు మోసం చేసిందని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. దేశ జనాభాలో దాదాపు 80శాతం ఉన్న బీసీలకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 50లక్షలకోట్ల పైచిలుకు వార్షిక బడ్జెట్‌లో కేవలం రూ.2500కోట్లు కేటాయించి బీసీలను మరోమారు మోసం చేసిందని మండిపడ్డారు. భారత దేశం ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలలో మూడో స్థానం లో వెళ్తుందని జోష్యం చెబుతున్న ప్రధానికి బీసీలు అభివృద్ధి చెంద కుండా దేశం అభివృద్ధి చెందుతుందా విషయం తెలియదా ప్రశ్నిం చారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న సంపద సృష్టించే యంత్రాలుగా ఓట్లేసే మర మనుషులుగా చూస్తున్నారు తప్పా కనీసం మనుషులుగా గుర్తించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో బీసీనని చెప్పుకునే ప్రధాని మోడీ హయాంలో కూడా బీసీలకు ప్రభుత్వ, రాజకీయ, విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించకపోవడం బీసీలపై ప్రధానికి ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావే శాలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి త్వరలో చేపట్టిబోయే జనాభా గణన లో బీసీ గణన చేపట్టాలని చట్ట సభలలో రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి మగ్దూం మొహియుద్దీన్



● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ, వీ.ఎస్. బోస్

నవతెలంగాణ-ముషీరాబాద్

బహుముఖ ప్రజ్ఞాశాలి మగ్దూం మొహియుద్దీన్ మాగ్దుమ్ స్ఫూర్తితో ఫాసిజాన్ని ఓడిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టీ.నరసింహ, వీ.ఎస్. బోస్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో మగ్దూం మొహియుద్దీన్ 117 వ జయంతిని పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.టీ నరసింహ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులతో కామ్రేడ్స్ అసోసి యేషన్ ఏర్పాటల్లో క్రియాశీలకమైన పాత్రను మొహియుద్దీన్ పోషించారు. సిటీ కాలేజీలో లెక్చరర్‌గా తన ఉపన్యాసాల ద్వారా వేలాదిమంది విద్యార్థులను ఉద్యమం వైపు ఆకర్షించేలా కృషి చేయడం జరిగిందని ప్రజా పోరాటా లకు మద్దతుగా తను రచనల ద్వారా నాటకాల ద్వారా మద్దతును కూడ కట్టారన్నారు. అభ్యుదయ రచయితల సంఘం , రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేశాడు. గ్రామాలలో ప్రజలు తమ చేతికి అందిన ఆయుధాలతో భూస్వాములపై పోరాటం నడిపారన్నారు. శత్రు బలగాల చేతుల్లో అధునాతనమైన ఆయుధాలు ఉండటం వలన ఈ పోరాటాన్ని ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలంటే సాయుధ పోరాటమే పరిష్కారమని కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితో పాటు మగ్దూం మొహియుద్దీన్‌లు పిలుపునివ్వడం జరిగిందన్నారు. భిన్న సంస్కృతులు ఆచార వ్యవహారాలు కలిగిన భారత దేశంలో ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే భావజాలం, ఒకే నాయకుడు అనే అనే ఫాసిస్టు భావజాలాన్ని ప్రజల పై బలవంతంగా రుద్ది విద్వేషాలు సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సన్నద్ధం చేయడ మే మనం మాగ్దూంకి ఇచ్చే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేతలు ప్రేమ్ పావని, జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు నళిని ,నేర్లకంటి శ్రీకాంత్, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్, టూరిజం నాయకులు రాజమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహమూద్, జేరిపోతుల కుమార్ కొమురెల్లి బాబు, చెట్టు కింది శ్రీనివాస్ ,బాలకృష్ణ, నర్సింగ్ రావు, దశరథ్ ,ఇమ్రాన్, గ్యార నరేష్, చైతన్య, కళ్యాణ్, లెనిన్, అరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నామని మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సర్వీసెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, హైదరాబాద్ జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ జయ మాలిని అన్నారు. మంగళవారం ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య సమస్యలు బీపీ, షుగర్, థైరాయిడ్, వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతుంటారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం ఇష్టం లేక కొందరు, వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక ఇంకొందరు ఇబ్బంది పడుతుంటారన్నారు. అలాంటి వారి కోసమే ఆరోగ్య మహిళ ద్వారా మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. మహిళలందరూ ఆరోగ్య మహిళ క్లినిక్‌ను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహిత, పీహెచ్ఎన్ విజయమ్మ, స్టాఫ్ నర్స్ ఫ్లోరా తదితరులు పాల్గొన్నారు.

టీవీవీపీ ఆస్పత్రుల కార్మికుల వేతనాలు చెల్లించాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల వేతనాలపై ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి మాదిరిగా వేతనాలు చెల్లిస్తుందని గత ఏడు నెలల క్రితం ఒకసారి సమ్మె నోటీసు ఇస్తే కొన్ని వేతనాలు ఇచ్చిన ప్రభుత్వం మళ్ళీ గత ఏడు నెలలుగా కార్మికుల బిల్లులు చెల్లించకుండా వేతనాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. టీవీవీపీ ఆస్పత్రులలో వేతనాలకై రోజు ఒక గంట నిరసన ధర్నాలో భాగంగా నేడు కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి గత ఏడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు కొద్ది నెలలు వేతనాలు ఇచ్చి అనంతరం చేతులెత్తేశారని కాంట్రాక్టర్లకు, ప్రభుత్వానికి మధ్యలో కార్మికులు నలిగిపోతున్నారన్నారు. ఇలాగే నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రాబోవు రోజుల్లో పనులను పూర్తిగా నిలిపివేసి నిరవధిక సమ్మెకు సైతం చేయనున్నట్లు వారు హెచ్చరించారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం పిలిచిన టెండర్‌లో వేతనాలు రూ.13600 రావాల్సి ఉండగా కేవలం రూ. 11వేలు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, పీఎఫ్ డబ్బులను కూడా తక్కువగా చెల్లిస్తున్నారని ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ప్రస్తుతం రూ.19 వేతనం రావాల్సిందని ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనాలు ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేయుచున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రతినెల 7వ తేదీ లోపు సక్రమంగా జీతాలు అందే విధంగా చూడాల్సినటువంటి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని వారు తెలియ జేశారు. రాబోవు రోజుల్లో నిరవధిక సమ్మెను రాష్ట్రవ్యాప్తం గా నిర్వహించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెండింగ్ వేతనాలు చెల్లించాలని పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయాలని కనీస వేతనాల జీవోలను కార్మికులకు అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సంతోష, ఎస్.లక్ష్మీ, కౌసల్యమ్మ, అంజమ్మ, ప్రకాష్, గణేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఆంకాలజీ ప్రొఫెసర్లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్'అవార్డు ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

క్యాన్సర్‌ను నిర్మూలించడమే కాకుండా వ్యాధి బారిన పడిన వారికి ఆత్మస్థైర్యం కల్పించాలని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్లు మనకు కనిపించే నిజమైన దేవుండ్లని అభివర్ణించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కుటుంబాన్ని, సమాజాన్ని పట్టించుకునే మహిళలు వారి గురించి వారు పట్టించుకోరు కాబట్టి మహిళలకు క్యాన్సర్ ఎక్కువగా వస్తుందని, అందుకని ఏ పనిచేసినా ఒత్తిడికి గురి కావొద్దని చెప్తూ 'ధర్మం, ధైర్యం, శీలం, సత్యం, సేవ'ఈ ఐదు సుగుణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని హితువు చెప్పారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని కోఠిలోని యూనివర్సిటీ దర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీ డైరెక్టర్ అసోసియేట్ క్లినికల్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గీత నాగశ్రీ ప్రసంగిస్తూ మన దేశంలో 40 శాతం క్యాన్సర్ పొగాకు సేవించడం వల్ల వస్తుందని, 14 రకాల క్యాన్సర్‌కు కారణం అవుతుందని, పొగాకులో 80 రకాల క్యాన్సర్ కారకాలు ఉంటాయని పొగాకు పిలిచినప్పుడు ఆ రసాయనాలు ఊపిరితిత్తులోకి చేరి ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ వస్తుందని ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా నగరంలో క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ గీతా నాగశ్రీ, ప్రొఫెసర్ డాక్టర్ బి.ఉమాకాంత్ గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ జి జోసఫ్ బెంజిమెన్‌లకు 2025 శాలువా, జ్ఞాపిక, పూలమాల సర్టిఫికెట్‌తో ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి కౌన్సిల్ అడ్వైజర్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లైన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ నారాయన్ ముదిరాజ్ సెక్రెటరీ జనరల్ డాక్టర్ కేపీ హేమంత్ కుమార్, డాక్టర్ కృష్ణాజీ రావు, డాక్టర్ దేవేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.యాదయ్య, ప్రముఖ వ్యాఖ్యాత వచన ప్రియా పాటిల్‌తో పాటు జి.నవీన్ కుమార్, శ్రీ బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ వెంగళరావు నగర్ డివిజన్‌కి చెందిన ఏడుగురు లబ్దిదారు లకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యా విజయ్, విజయ్ ముదిరాజ్, అంబటి రామకృష్ణ, శ్యామ్ రావు, వేణు, పవన్, సుశీల్ అర్జున్, యాదగిరి, బాలు, బంటీ యాదవ్, విజయ్ సింగ్, శారదా, సుజాత, వాణి మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరబండ ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్ల అర్జీల సేకరణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రజాపాలనలో భాగంగా మంగళవారం బోరబండ వార్డ్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని (ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీల ను స్వీకరణ) మోహా మ్మద్ బాబా ఫసియుద్దీన్ బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూ మేయర్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో యూసూఫ్‌గూడా సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియ సుల్తాన, ఈఈ రాజ్ కుమార్, జీహెచ్‌ఎంసీ అదికారులు పాల్గొన్నారు.

'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయ వేదిక) రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దూస. గౌరీశంని రాష్ట్ర అధ్యక్షులుగా, జి.కరణ్ ప్రధాన కార్యదర్శిగా, నరేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా, శ్రవణ్ సహ కార్యదర్శిగా, జనార్ధన్ కోశాధికారిగా ఎన్నుకున్నారు. కాసీం, మధులను ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా నియమించారు. ఎన్నిక అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దూస.గౌరీశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి 'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

ఈగిల్ కమిటీ సభ్యుడిగా పవన్ ఖేరా నియామకం



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈగిల్ కమిటీ, దేశంలో న్యాయపూర్వకమైన ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించనుంది. ప్రత్యేకంగా మహారాష్ట్రలో ఓటర్ల జాబితా లోపాలపై ఈ కమిటీ ముందుగా పనిచేయనుంది. ఈ ఈగిల్ కమిటీ సభ్యుడిగా పవన్ ఖేరా నియామకం అయ్యారు. పవన్ ఖేరా నియామకం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, అలాగే ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల న్యాయసూత్రాలను మరింత బలోపేతం చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు బెంజమిన్ దబ్బేటా విశ్వాసం వ్యక్తం చేశారు.

కులగణన సర్వే తప్పుల తడక

- బొల్లేపల్లి స్వామి గౌడ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర కులగణన సర్వే తప్పుల తడాకగా ఉందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా బీసీల జనాభా లెక్కలు 52 శాతంగా చూపెట్టారని పేపర్ ప్రకటన ద్వారా స్వామిగౌడ్ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 60 శాతం పైగా ఉన్న బీసీ జనాభాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం 46 శాతంగా చూపెట్టి, 7 శాతం ఉన్న అగ్రకుల జనాభాలను 15 శాతం చూపిస్తుంది. ఇలా బీసీలను మోసం చేసే కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో జరిగిన తప్పులను సవరించి బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మెట్టుగూడ డివిజన్ పరిదిలోని మైలార్ గడ్డ ఎన్విఎస్ చౌరస్తా వద్ద మోదీ చిత్రపటానికి ఆయన పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఉపయోగపడేలా ఉందని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పని చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ప్రజలు బీజేపీ అదికారంలోకి రావలని కోరుకుంటున్నారని, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలలో గ్రేటర్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటి మెంబర్ శారద మల్లేష్‌కో కన్వీనర్ శెట్టి మహేష్ రాజేష్ నాయర్, మెట్టుగూడ డివిజన్ నాయకులు సత్తూరి రవి, హనుమంతు, యుద్ధవీరుల, అంజయ్య, గణేష్, రాజేష్ ముదిరాజ్, వరుణ్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్ సుధాకర, సింహచలం బాబు, రాజేష్ నాయుడు, ముత్తు మంజుల, సరోజ, మల్లేశ్వరి, నాగ లక్ష్మి, ఉదయ్, టైలర్ శ్రీనివాసులు, బుష్పక్ సీను, నవీన్ పాల్గొన్నారు.

ఓయూలో 'వీడియో ఎడిటింగ్ బూట్‌క్యాంప్'



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో మంగళవారం నాలుగు రోజుల 'వీడియో ఎడిటింగ్ బూట్‌క్యాంప్' ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 7 వరకు ఓయూ సీఎఫ్‌ఆర్డీలో గల (హెచ్‌సీడీసీ) కార్యాలయంలో నిర్వహించనునట్టు చెప్పారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు ఉటుందన్నారు. ప్రారంభ కార్యక్రమానికి (హెచ్‌సీడీసీ) డైరెక్టర్ ప్రొఫెసర్ సివి. రంజని, కోఆర్డినేటర్ డా.పి.మురళీధర్‌రెడ్డి, వివిధ క్యాంపస్ అండ్ కన్‌స్టిట్యూయెంట్స్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొ.రంజని మాట్లాడుతూ.. ఉద్యోగ అవకాశాలను పెంచే నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. డిజిటల్ యుగంలో వీడియో ఎడిటింగ్ అనేది మార్కెటింగ్, సోషల్ మీడియా, కంటెంట్ క్రియేషన్, ఎడ్యుకేషన్, యాడ్వర్టైజింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలలో అత్యంత కీలకమైన నైపుణ్యంగా మారిందన్నారు. (హెచ్‌సీడీసీ) కోఆర్డినేటర్ డా. పి. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. డిజిటల్ మార్కెటింగ్‌లో వీడియో ఎడిటింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆకర్షణీయమైన వీడియోలు తయారు చేయడం ద్వారా బ్రాండింగ్ మెరుగుపడతుందని, వ్యక్తిగత, వృత్తిపరమైన స్థాయిలో సందేశాలను స్పష్టంగా అందించడంలో ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ "వీడియో ఎడిటింగ్ బూట్‌క్యాంప్" ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించడంతో పాటు, వారి ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు, సృజనాత్మకతను మెరుగుపర్చేందుకు సహాయపడనుంది.

తగ్గుతున్న పుస్తకాలు, న్యూస్ పేపర్ చదివే వారి సంఖ్య

- నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్
- నిమ్స్‌లో లైబ్రరీ ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజురోజుకూ పుస్తకాలు, న్యూస్ పేపర్ చదివే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆందోళన వ్యక్తం చేశారు. పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆకర్షణ సతీశ్ ఏర్పాటు చేసిన లైబ్రరీని డైరెక్టర్ బీరప్పతో కలిసి సీవీ ఆనంద్ ప్రారంభించి మాట్లాడారు. ఖాళీ సమయం దొరికితే కొంతమంది స్మార్ట్ ఫోన్‌ల కోసమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆకర్షణ సతీశ్.. తాను చదువుతూనే అందరిని చదివించేలా హాస్పిటల్స్‌లో లైబ్రరీలను ఏర్పాటు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఎవరి వద్దనైనా పుస్తకాలు ఉంటే ఈ విద్యార్థినికి అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ లీజా రాజశేఖర్, అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌లు లక్ష్మీ భాస్కర్, కష్టారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

భార్యభర్తలు ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-బేగంపేట్

కుమార్తె వివాహం కోసం ప్రయివేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకున్న ఓ కుటుంబం రుణం ఇప్పించే సమయంలో దళారి చేసిన మోసానికి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. సమయానికి బేగంపేట్ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి ఇరు వర్గాల వారికి సంధి కుదిర్చి రుణం చెల్లించేందుకు గడువు ఇప్పించడంతో ఘర్షణ సద్దు మనిగింది. మంగళవారం ఈ ఘటన సికింద్రాబాద్ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బేగంపేట పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట ప్రకాష్‌నగర్‌కు చెందిన బచ్చుల అనసూయ, భరత్ భూషన్ భార్యభర్తలు. వీరు తమ కుమార్తె వివాహం కోసం లోన్ కావాలని భాను ప్రకాశ్, షఫీలను ఆశ్రయించారు. వీరు అనసూయ, భూషన్లకు 2019లో విడతల వారిగా రూ.7 లక్షల నగదు లోన్‌గా ఇప్పించారు. వీరు లోన్ తీసుకునే సమయంలో ఇంటి పేపర్లు మార్టిగేజ్ చేయాలని చెప్పడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి పిల్లల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించారు. అటుపై అనసూయ, భూషన్లు నెలకు రూ. 15000 వేల చొప్పున కిస్తీలు కడుతూ వచ్చారు. కాగా దళారీలు ఈ ఇంటి పేపర్లు బ్యాంకులో తాకట్టు పెట్టి రూ. 40 లక్షల వరకు లోన్ తీసుకోని కిస్తీలు కట్టడం ఆపివేశారు. దీంతో కొన్నాళ్లగా అనసూయ, భూషన్‌లకు లోన్ చెల్లించాలని బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేస్తూ వచ్చారు. ఈ విషయాన్ని ఆ దళారీలకు తెలపగ వాటిని పట్టించుకోవద్దంటూ సూచించారని బాధితులు తెలిపారు. మంగళవారం బ్యాంక్ అధికారులు ఇంటిని జప్తు చేసేందుకు వచ్చారు. వీరితో పాటు పోలీసులు, న్యాయవాదులు సైతం ఇంటికి చేరుకున్నారు. అనసూయ, భూషన్ వారిని అడ్డుకోని ఇంటిలోపలకి వెళ్లి ఆయిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వారించి ఇరు వర్గాల వారికి సంధి కుదిర్చారు. డబ్బులు చెల్లించేందుకు గడువు ఇప్పించడంతో ఘర్షణ సద్దు మనిగింది. బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశ పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజలో ఉందని దానికి ముఖ్య కారణం చారిత్రాత్మక నిర్మాణ కళాఖండాలు సాంస్కృతి సాంప్రదాయ హస్తకళ ప్రదర్శన కళలకు నిలయంగా పేరుగాంచిందని ఒడిశా ఉప ముఖ్యమంత్రి, పర్యాటక, మహిళా, శిశు అభివృద్ధి, మిషన్ శక్తి శాఖలమంత్రి ప్రవతి పరిడా తెలిపారు. మంగళవారం బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఒడిశా ప్రభుత్వ పర్యాటక శాఖ, భారత వాణిజ్య, పరిశ్రమల మండలి (ఫిక్కీ) సంయుక్తంగా కలిసి ఒడిశా టూరిజం రోడ్‌షో నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రవతి పరిడా మాట్లాడుతూ.. ఒడిశాతో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారతదేశం గురించి ఆలోచిస్తే, ఒడిశాను ఆలోచించాలని పేర్కొన్నారు. వ్యాపార అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు. అపూర్వమైన పర్యాటక ప్రదేశాలు, ప్రశాంతమైన ప్రదేశాలు, విభిన్న పర్యాటక రంగాలలో అపారమైన అవకాశాలతో ఒడిశా పెట్టుబడిదారులకు అత్యుత్తమ అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఈ రోడ్‌షో ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల మధ్య పర్యాటక, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి, వ్యూహాత్మక భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదం చేయనుందన్నారు. ఒడిశాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలు, రాష్ట్ర పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధిపై ఉన్న దృష్టి కోణం, పర్యాటక వృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలు వివరించారు. ఈ రోడ్‌షో ద్వారా మా విభిన్న ఆకర్షణలను ప్రదర్శించడమే కాకుండా పరిశ్రమల ప్రముఖులు, టూర్ ఆపరేటర్లు, పెట్టుబడిదారులతో కలిసి దీర్ఘకాలం పాటు భాగస్వామ్యాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. దీని ద్వారా ఒడిశా, తెలంగాణకు దీర్ఘకాల అభివృద్ధి అవకాశాలను అందించవచ్చన్నారు. తెలంగాణ ప్రాంతంలోని పర్యాటక నిపుణులు, పెట్టుబడిదారులకు ఈ రోడ్‌షో అద్భుతమైన అవకాశాలను అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఒడిశాకు ప్రధాన మూలాధార మార్కెట్‌లలో ఒకటిగా ఉండటంతో, పరస్పర ప్రయోజనం, పర్యాటక వృద్ధిని నడిపించే భవిష్యత్ సహకారాలకు బలమైన పునాదిని సృష్టించేందుకు ఈ రోడ్‌షో ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటక కమిషనర్, కార్యదర్శి బల్వంత్ సింగ్ మాట్లాడుతూ.. ఒడిశాను దేశీయ పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రానికి ఉన్న అత్యుత్తమ రహదారి నెట్‌వర్క్ పొరుగు రాష్ట్రాలతో కనెక్టివిటీ పెంచిందన్నారు. ఒడిశాలోని వివిధ పర్యాటక ప్రాంతాలు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయన్నారు. సమగ్ర మౌలిక వసతుల అభివృద్ధి, వ్యూహాత్మక పెట్టుబడులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పీఎంయూ ఒడిశా టూరిజం హెడ్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. ఒడిశాను ప్రత్యక్షంగా వచ్చి చూడాలన్నారు. పర్యాటక అనుభవాన్ని తేలికగా, ఆనందంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

క్విజ్ పోటీల్లో ఓయూ విద్యార్థులకు ప్రథమ స్థానం



నవతెలంగాణ-ఓయూ

ఎన్‌టీపీసీ నిర్వహించిన దక్షిణ భారత ప్రాంతీయ విభాగ ఎలక్ట్రాన్ క్విజ్ పోటీల్లో ఓయూ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. 46 ఇంజినీరింగ్ కళాశాలలు, 96 మేనేజ్ మెంట్ కళాశాలల జట్లు పాల్గొన్న క్విజ్ పోటీల్లో ఓయూ జట్టు అద్భుత విజ్ఞానాన్ని, పోటీ తత్వాన్ని ప్రదర్శించింది. ప్రాథమిక రౌండ్లలో హోరాహోరీగా తలపడి మొదటి ఆరు జట్లు గ్రాండ్ ఫినాలేకి చేరుకున్నాయి. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఉస్మానియా యూనివర్శిటీ, జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ న్యూఢిల్లీలో జరిగే నేషనల్ రౌండ్‌లో పోటీపడతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగరం, ఎన్‌టీపీసీ నుంచి జీఎంహెచ్‌ఆర్ ఎస్‌ఎస్. పాణిగ్రాహి, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు 30వేలు, 20వేలు, 10వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. ఫైనల్ చేరిన మిగతా జట్లకు 4వేల చొప్పున అందజేశారు. ఈ విజయం ఓయూ అకడమిక్ ఎక్సలెన్స్, పోటీతత్వ స్ఫూర్తి, మేధో ప్రతిభకు చిహ్నమని ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం అభిప్రాయపడ్డారు.

జర్నలిజం విభాగంలో సీట్లు జీరో



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో మాస్ కమ్యూనికేషన్ ఆఫ్ జర్నలిజం డిపార్‌మెంట్‌లో కేటగిరి-2 పిహెచ్డీ నోటిఫికేషన్ సీట్ల ఖాళీలో జీరో (0) చూపించిన విషయంలో మంగళవారం ఓయూ విద్యార్థి సంఘాలు రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. గత మూడు నోటిఫికేషన్ల నుండి డిపార్‌మెంట్ ఆఫ్ జర్నలిజంలో జీరో చూపిస్తూ విద్యార్థులకు పిహెచ్డీ చేసే అవకాశాన్ని దూరం చేస్తున్న విధానాలు మానుకోవాలని, డిపార్‌మెంట్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్‌కి, జర్నలిజంలో ప్రావీణ్యం అర్హత కలిగిన వారికి గైడ్ షిప్ ఇచ్చి విద్యార్థులకి రీసెర్చ్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఓయూ విద్యార్థి సంఘాలు కోరారు. అంతకుముందు సోషల్ సైన్సు డీన్ ప్రొ.అరుణ జ్యోతి, జర్నలిజం హెడ్ ప్రొ.సతీష్‌లకు వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నేతలు పూసల రమేష్, సుమంత్, రుక్మాత్ పాషా, అవ్వారు వేణు కుమార్, మాదాసు రాహుల్, కందలపల్లి కాశి, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సంఘటితమైన అర్చక ఉద్యోగ సంఘాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ అర్చక ఉద్యోగ సంఘాలన్నీ కలిసి సంఘటితమయ్యాయి. ఒకే సంఘంగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి అధ్యయన కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వివిధ అర్చక ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంగళవారం శ్రీనగర్ కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించి మాట్లాడురు. ఉద్యోగ సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలను ఏకరూప విధానంలో ప్రభుత్వానికి, దేవాలయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు అన్ని సంఘాలు కలిసి ఒకే తాటి మీదికి వచ్చి పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మెన్‌గా గంగు ఉపేంద్ర శర్మ కన్వీనర్‌గా బేతి రంగారెడ్డి, కో కన్వీనర్లుగా మార్తి సత్యనారాయణ శర్మ పరాశరం రవీంద్రాచార్యులు, టి రత్నాకర్, రాకుండా మురళీధర్ శర్మ, కందూరి కృష్ణ మాచారీ, తోటకూర వెంకటేశ్వర్లు, చక్రధరాచార్యులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ పరిధిలో వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలని ఏకతాటి మీదికి రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే సమస్యలను ఒక నివేదికగా రూపొందించి దేవాదాయ శాఖకు అందజేయనున్నట్టు తెలిపారు.

కులాలను రెచ్చగొడుతున్న తీన్మార్ మల్లన్న



- చర్యలు తీసుకోవాలని డీజీపీకి తెలంగాణ రెడ్డి సంఘం ఫిర్యాదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

కులాల మధ్య వైశమ్యాలను రెచ్చగొడుతూ.. రెడ్డి కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రెడ్డి సంఘం మంగళవారం డీజీపీ జితేందర్‌కు ఫిర్యాదు చేసినట్టు రాష్ట్ర కన్వీనర్ బద్దురి వెంటేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేవి రెడ్డి విజితా రెడ్డితో కలసి వెంటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్‌లో జరిగిన బీసీ సభలో రెడ్డి కులాన్ని తీన్మార్ మల్లన్న తీవ్ర పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ మానవ సంబంధాలలో విఘాతాన్ని కల్పించే విధంగా ప్రవర్తిస్తున్న తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలిని కోరారు. అలాగే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. తీన్మార్ మల్లన్న రెడ్డి కులానికి వేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఆయన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శరత్ రెడ్డి రమణారెడ్డి, సరిత రెడ్డి సుమతి రెడ్డి, గీతారెడ్డి పాల్గొన్నారు.

ఓయూ ఫైనాన్స్ ఆఫీసర్‌గా ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం జాయింట్ రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్)గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్ నూతన ఫైనాన్స్ ఆఫీసర్ (ఎఫ్‌ఓ)గా నియమితులయ్యారు. సోమవారం ఆయనకు ఓయూ వీసీ ప్రొ. కుమార్ నియామక పత్రము అందజేశారు. శ్రీనివాస్ 1986 ఏడాది ఆగస్టులో జూనియర్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌గా, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా, డిప్యూటీ రిజిస్ట్రార్‌గా, జాయింట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతులు పొందారు. ప్రస్తుతానికి ఓయూ ఎఫ్‌ఓగా నియమితులయ్యారు. అయిన విశేష పాలన అనుభవంతో పాటుగా అటు ఓయూ అధికారులతో ఇటు బ్యూరోక్రాట్స్‌తో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. శ్రీనివాస్‌కు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రథసప్తమి సందర్భంగా మంగళవారం తిరుమలగిరి సూర్యభగవానుడి దేవాలయంను ఎమ్మెల్యే శ్రీ గణేష్ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు మురళీ ముదిరాజ్, తేలుకుంట సతీష్, సంతోష్ యాదవ్ ఉన్నారు.

పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సమావేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి.వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులైన సంబరపు నాగరాజు అధ్యక్షతన మంగళవారంసమావేశం జరిగింది. పి.వీరయ్య జిల్లాల వారీగా నూతన నాయకత్వాన్ని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా అంజన్ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆవుల సురేష్, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి మహేష్,ఉమ్మడి ప్రధాన కార్యదర్శిగా పి స్వామినీ ఏకగ్రీవంగావ నూతనంగా ఎన్నుకోన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పి వీరయ్య మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్‌లపై జరుగుతున్న వివక్షతపై ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉమ్మడిగా కలిసి ఉండి పోరాడాలని, ల్యాబ్ మిత్రుల సంక్షేమం కోసం అందరూ కలసి కృషి చేయాలని, బలమైన నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని, జిల్లాలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను గుర్తించి స్థానిక మెడికల్ ఆఫీసర్లకు కలెక్టర్లకు సమస్యల గురించి వినతి పత్రాలు అందజేయాలని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు అంజన్ బాబు మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్‌ల ఐక్యత కొరకు వారి సంక్షేమం కొరకు నా వంతు కృషి చేస్తానని, రాష్ట్ర నాయకత్వం నాకు ఇచ్చిన బాధ్యతను, నా కర్తవ్యంగా మన పారామెడికల్ అసోసియేషన్‌కి సేవలందిస్తానని తెలియజేశారు. అలాగే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర రవీందర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దార్ల అజయ్, హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ తగరం సైదులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజులలో మీరందరూ కష్టపడి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదగాలని కోరుతూ తోటి ల్యాబ్ టెక్నీషియన్నీ అందరిని కలుపుకొని పోవాలని గుర్తు చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

కుషాయిగూడ సీఐ భాస్కర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-కాప్రా, చర్లపల్లి



కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రెడ్డిని కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుషాయిగూడలో శాంతి భద్రతలపై చర్చించి అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. త్వరలో కుషాయిగూడ ప్రాంతంలో శాంతి భద్రతలపై, సీసీ కెమెరాలు వాటి ఉపయోగాలపై అవేర్‌నెస్ ప్రోగ్రామ్ చేపడతామని సీఐ భాస్కర్‌రెడ్డి అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, వాసుదేవ ముదిరాజ్, కొడకండ్ల యాదయ్య, చిదం బాలనర్సింహా వంశరాజ్, పండాల గణేష్ గౌడ్, పిట్ల రాజు ముదిరాజ్, దూసరి శంకర్ గౌడ్, క్యాత దినేష్, లావణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి గండిమైసమ్మ వెళ్లే రోడ్డు మూసివేత

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి గండి మైసమ్మకు వెళ్లే రోడ్డును అయోధ్య చౌరస్తా వద్ద ఉన్న రైల్వే ట్రాక్ మరమ్మతుల కారణంగా ఈనెల 6తేదీ నుండి 9వ తేదీ వరకు మూసి వేస్తున్నట్లుగా ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అటుగా ప్రయాణించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించగలరని సూచించారు.

ముఖ్దూం మొహిద్దీన్ 118వ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ముఖ్దూం మొహిద్దీన్ 118వ జయంతిని కమలానగర్ ఆఫీసులో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ నాయకులు నారాయణ రావు, ప్రజాతంత్ర ఉద్యమ నాయకురాలు గౌస్య, ముఖ్దూం మొహిద్దిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. ముఖ్దూం మొహిద్దీన్ మెదక్ జిల్లాలో జన్మించారని తెలిపారు. హైదరాబాద్ నగరంలో విద్యా భ్యాసం చేశారని చెప్పారు. ఆయన ఉర్దూలో అనేక కవితలు, షాయరీలు, నాటికలు నాటకాలు రాశారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటం చేశారని తెలిపారు. ఆయన్ను జైల్లో పెట్టినప్పటికీ తన రచన వ్యాసంగాన్ని వదల్లేదన్నారు. హైదరాబాద్‌లో కమ్యూనిస్టు ఉద్యమంలో బలంగా పనిచేశారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ రంగంలో చార్మినార్ సిగరెట్ పరిశ్రమతో పాటు వందలాది పరిశ్రమలకు నేరుగా అధ్యక్షుడిగా ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీలో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారని తెలిపారు. మత సామరస్యానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. ఈ సందర్భంగా నారాయణరావు, కృష్ణమాచారి, జయరాజ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సభ్యులందరూ ముఖ్దూం మొహిద్దీన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి, ప్రజాతంత్ర ఉద్యమ నాయకురాలు శారద, శోభ, కృష్ణమాచారి, జి శివరామకృష్ణ, వెంకటేశ్వరరావు, రుక్కయ్య, భాస్కర్ రావు, రుక్కయ్య పార్థసారథి, గోపి, శ్రీనివాసరావు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పోరు లేనట్టే..!



- 3 మున్సిపాల్టీలుగా 34 జీపీలు
- సర్కార్‌కు అధికార పార్టీ నాయకుల లేఖ
- స్థానిక ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు
- తుది నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పల్లె పోరు జరిగేలా కనిపించడం లేదు. జిల్లాలో ఉన్న 61 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే కొన్నింటిని సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేయగా.. మిగిలిన 34 జీపీలను కలిపి మరో మూడు మున్సిపాల్టీలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు పడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే సర్కార్‌కు కాంగ్రెస్ నాయకులు ఈ విషయమై లేఖ రాయగా.. ఇటీవల జిల్లా అధికారులు సైతం ఇందుకు అంగీకారం తెలిపినట్టు సమాచారం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో..? అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

ఎన్నికలకు ఏర్పాట్లు

పంచాయతీ పోరుకు తెలంగాణ రెడీ అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సైతం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఓటర్ జాబితా, వార్డుల విభజన ప్రక్రియను అధికారులు సిద్ధం చేశారు. బ్యాలెట్ బాక్సులను సైతం సంబంధిత అధికారులు రెడీగా ఉంచారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా పరిస్థితిని వివరిస్తూ నివేదికను పంపించింది. జిల్లాలోని మూడు మండలాలు మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, 19 ఎంపీటీసీలు, 34 గ్రామ పంచాయతీల్లో కలిపి మొత్తం 65,748 మంది ఓటర్లు ఉన్నట్టు జాబితాను ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. 2011 జనాభా ప్రాతిపదికన ఈ జాబితాను రూపొందించారు. కాగా ఇటీవల చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో జిల్లాలోని పల్లెల్లో ఎన్నికలపై సందిగ్ధం నెలకొంది. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా..? లేదా..? అన్న ఉత్కంఠతకు అధికారికంగా తెర పడటం లేదు. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

విలీన గ్రామాల్లో ఓటరు జాబితా రద్దు

సమీప మున్సిపాల్టీల్లో విలీనమైన గ్రామ పంచాయతీల ఓటరు జాబితాను రద్దు చేస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని 7 మున్సిపాల్టీల్లో 28 గ్రామాలు విలీనమయ్యాయి. పంచాయతీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గతేడాది సెప్టెంబర్‌లో పంచాయతీలో వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో విలీనమైన గ్రామాలకు గత నెల 4వ తేదీన రాష్ట్ర గెజిట్‌లో ప్రకటించింది. సదరు పంచాయతీల ఉన్నతీకరణ కారణంగా పంచాయతీ రాజ్ చట్టం 2018లో సవరణ చేసి, ఆ శాఖ పరిధి నుంచి తొలగించారు. ఈ అంశాన్ని ఉదహరిస్తూ 28 విలీన గ్రామాల్లో ఓటరు జాబితాలు చెల్లవని ఎన్నికల సంఘం ప్రకటించింది.

రెండు మండల పరిషత్‌లు రద్దు

జిల్లాలోని రూరల్‌లో ఐదు మండలాలు ఉన్నాయి. ఇందులో ఘట్‌కేసర్, కీసర మండలంలోని గ్రామాలన్నీ సమీప మున్సిపాల్టీల్లో విలీనం కావడంతో ఈ రెండు మండల పరిషత్‌లను ఇటీవల రద్దు చేశారు. దీంతో ఈ రెండు మండలాల్లోని పని చేస్తున్న అధికారులను ఇతర జిల్లాలకు ఇటీవల బదిలీ చేశారు. విలీన గ్రామాల్లోని పంచాయతీ కార్మికుల జీత భత్యాలపై సైతం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయమై అనుమతి కోసం సంబంధిత శాఖ కమిషనర్‌కు ఫైల్ పంపేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

మిగిలింది 34 గ్రామాలే..

జిల్లాలో గత పంచాయతీ ఎన్నికల్లో 61 గ్రామాలు, 5 మండలా లున్నాయి. ఈ గ్రామాల్లోంచి 28 గ్రామాలను గతేడాది సెప్టెంబర్‌లో పక్కనున్న మున్సిపాల్టీల్లో విలీనం చేశారు. ప్రస్తుతం 34 గ్రామ పంచాయతీలే ఉన్నాయి. 34 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ ఎన్నికలు నిర్వహించకుండా, వాటిని కూడా మున్సిపాల్టీల్లో కలపాలని అధికార పక్ష కాంగ్రెస్ నాయకులు కొందరు ప్రభుత్వానికి లేఖ అందజేసినట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మిగిలిన 34 గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగించడం కంటే మున్సిపాల్టీలుగా తీర్చిదిద్దడమే మేలని అధికార పార్టీ నేతలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సందిగ్ధం నెలకొంది.

కేకే ఇరానీ చాయ్ హెూటల్ ప్రారంభం





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే ఇరానీ చాయ్ హెూటల్‌ను మంగళవారం కాంగ్రెస్ మల్కాజిగిరి నాయకులు పిట్ల నాగరాజు హెూటల్ నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఎంచుకున్న వృత్తిలో నిరంతరం కష్టపడుతూ, చక్కటి టేస్ట్‌తో కూడిన చాయ్‌ను అందజేసి వినియోగదారుల మన్ననలు పొంది, వ్యాపార రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెూటల్ నిర్వాహకులు క్రాంతి కిరణ్, అలెక్స్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ అదానీ, అంబానీలకు అనుకూలం





- తెలంగాణకు బడ్జెట్‌లో కేటాయింపులేవీ
- బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత

నవతెలంగాణ - పోచారం

కేంద్రలో బీజేపీ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని, అదానీ, అంబానీలకు అనుకూలంగా, కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత విమర్శించారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంత రం ఎన్.సబిత మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైతులకు, కార్మికుల తోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ. 47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని, బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో కోత పెట్టారని, బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి తేలేని అసమర్థులన్నారు. ఇక్కడి నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామ చేస్తారా ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణలో ఉన్న వనరులను, ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజెప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్ సంస్థలను కాపాడే విధంగా ఉందన్నారు. సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు. విద్యా వైద్యం, తాగునీరు, రోడ్లుత పాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు నిధుల కోత విధించారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం అనే హామీలను ఇచ్చారని, ఆ విభజ న హామీల గురించి ఒక్క హామీ ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. ఆదిలాబాద్‌కు సంబంధించిన సీసీఎస్ ఫ్యాక్టరీ ఏమైందన్నారు. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు అరుణ, జి. నాగమణి, కే అలివేల, పార్వతమ్మ, భారతమ్మ, జోత్స్న, మమత, మహాలక్ష్మి, సంతోష, ప్రమీళ, సరళ, నవనీత, సునీత రాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించండి

-సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఎం కృపా సాగర్

నేరేడ్‌మెట్‌లో..

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించి, పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరిగే వరకూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్, ఎం. కృపా సాగర్‌లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. వారు మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యా, వైద్య రంగాలకు తగినంత కేటాయించ లేదని, కొత్త యూనివర్శిటీలు, పరిశ్రమలు రాలేదని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవని, అసంఘటిత రంగానికి పని గ్యారంటీ ఇవ్వలేదని విమర్శించారు. కనీస వేతనాల ఊసే లేదని, నిత్యావసరాల ధరలు తగ్గించే అవకాశం లేదని తెలిపారు.. ఈపీఎస్ 95 పెన్షన్‌దారుల ప్రస్తావన లేదన్నారు. పేదలకు ఇండ్ల కేటాయింపులు నామ మాత్రంగానే ఉందన్నారు. ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంగారు నరసింగరావు, పి.మంగ, విజయ్ కుమార్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, సూర్య కుమార్, నాగరాజు, దాస్ గుప్తా, మురళీ మోహన్, సీపీఐ నాయకులు నాగరాజు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి

- కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలి
- బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.దశరథ్



నవతెలంగాణ - జవహర్ నగర్

స్థానిక సంస్థల్లో బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్.దశరథ్ పిలుపునిచ్చారు. మంగళవారం బీసీ హక్కుల సాధన సమితి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాజ్యాంగం ప్రజలందరికీ జాతి, కుల, వర్గ, లింగ వివక్ష లేకుండా సమాన అవకాశాలను కలిపించిందని గుర్తు చేశారు. దేశ జనాభాలో బీసీల కులగణన చేసి, విద్య, ఉపాధి రంగాలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలుపరచాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. రూ.2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధికి బడ్జెట్‌తో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి ఉపాధి, అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. సబ్సిడీ, రుణాలు, వృత్తిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. అన్ని జిల్లాల్లో బీసీ భవన్‌లను నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ హక్కుల సాధన సమితి సహాయ కార్యదర్శి డి.జి.నరేందర్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శి డి. జంగయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన ర్యాలీ

- ఎస్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగం, అరుంధతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రపంచ కాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం, మహిళా సాధికారత విభాగం, అరుంధతి మెడికల్ కాలేజ్‌ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల నుండి నేరేడ్‌మెట్ క్రాస్ రోడ్స్ వరకు విద్యార్థులు, అధ్యాపకులు, కాన్సర్ నివారణకు నినాదాలు ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా పి.అడవిరాజు అధ్యక్షత వహించగా, ముఖ్య వక్తగా గైనకాలజిస్ట్ డాక్టర్ అభిలాష హాజరై మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో బ్రెస్ట్ కాన్సర్‌పై అవగాహన కల్పించారు. క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. డా.శశిధర్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే చికిత్సతో మెరుగుపర్చుకునే అవకాశం పుష్కలంగా ఉంటాయన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అడవి రాజు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సోకినట్లుగా తెలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని, సూచించారు. విద్యార్థులు అవగాహనా కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను తమ ఇంట్లో వారికి, బంధువులకు, వివరించాలన్నారు.



అనంతరం అరుంధతి మెడికల్ కళాశాల విద్యార్థులు స్కిట్ చేసి క్యాన్సర్‌పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.జి.ఎన్ జగన్, డా.కె.హరిత, డా.ఇ.ప్రదీప్, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ స్వాతి, అధ్యాపకులు, ఉదయ్ గౌడ్, నాగు, నర్సింగ్, బద్దం హనుమంత్, రెబ్బ వాసు, ప్రవీణ్, హేమంత్, బాలరాజు, మధు, ఉమాకాంత్, అజయ్, అరుణ్, విశ్వచారి, చిన్న, వికాస్, హరి, సిద్దు, జానీ, సాయి, నాని, రాజేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

నేటి నుంచి శానిటైజేషన్, ఫుడ్ ఇన్‌స్పెక్షన్ స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేటి నుండి వారం రోజులు మల్కాజిగిరి లో స్పెషల్ శానిటైజేషన్, ఫుడ్ ఇన్‌స్పెక్షన్ డ్రైవ్ చెపట్టడం కోసం మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏ.ఎం.ఓ.హెచ్ మంజుల, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జంగారెడ్డితో కలిసి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ డ్రైవ్ ప్రణాళిక పై చర్చించారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు ఆగిపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన్నట్టు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో నిధులు మంజూరుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి అచ్యుతరావు, కావాలి శ్రీనివాస్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్న సందర్భంగా భువనగిరి రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు రాజుయదవ్, కసరవేని యాదగిరి, నాయకం భాస్కర్, భాను చందర్,సాయి కృష్ణ, ఉపేందర్ -నవతెలంగాణ,జవహర్‌నగర్

ఓటరు జాబితా అభ్యంతరాలపై సమావేశం



నవతెలంగాణ -శామీర్‌పేట

ఓటర్ల ముసాయిదా జాబితాపై శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మమతా బాయి మంగళవారం అఖిల పక్ష నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శామీర్ పేట మండలంలోని 7 గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డుల వారీగా మూల ఓటర్ల జాబితాను గత సంవత్సరం సెప్టెంబర్ 28న, సప్లిమెంటరీ -1 ఓటర్ల జాబితాను గత సంవత్సరం 30న ప్రచురించినట్టు తెలిపారు. అలాగే ఈ నెల 4న మంగళవారం సప్లిమెంటరీ-2 ముసాయిదా ఓటర్ల జాబితా మీద అభ్యంతరాలు తెలియజేయుటకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించినట్టు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊరడి వెంకటేష్, సీపీఐ(ఎం) నాయకులు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి రెవెన్యూలో కబ్జాల పర్వం

- దర్జాగా నాలా కబ్జాలు
- నాలాను పూడ్చతూ రాత్రికి రాత్రి నిర్మాణాలు
- బఫర్ జోన్‌లో భూ దందాలు
- కలెక్టర్‌కు చర్లపల్లి కాలనీల సమాఖ్య విజ్ఞప్తి



నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి రెవెన్యూలో కబ్జాల పర్వం కొనసాగుతోంది. నాలాను దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. నాలాను పూడ్చుతూ రాత్రికి రాత్రి వెలుస్తున్న నిర్మాణాలు చేపడుతున్నారు. బఫర్ జోన్‌లో కొనసాగుతున్న భూ దందాలు చర్లపల్లి డివిజన్ పరిధిలో ఆక్రమణలపై ఇరిగేషన్ కాప్రా మండల రెవెన్యూ అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలు అరికట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ కుటుంబాల పక్షాన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. చిన్న చెర్లపల్లి నుంచి ఇందిరమ్మ గృహకల్పకు వెళ్లే దారిలో నేతాజీనగర్ కాప్రా చెరువు చర్లపల్లి నాలా కల్వర్టును ఆనుకుని బఫర్ జోన్‌ను ఆక్రమించి, రాత్రికి రాత్రే దర్జాగా మూడు దుకాణ సముదాయాలతో పాటు, వెనుక పక్కాగా గదులు నిర్మిస్తున్నారు. గతంలో కూల్చివేతలు చేసినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. చర్లపల్లి నాలా కబ్జా విషయమై స్థానికులు, చుట్టుపక్కల కాలనీలవాసులు ప్రశ్నిస్తుండడంతో కబ్జాదారులు కొత్త నాటకానికి తెర లేపారు. జనవరి 25వ తేదీ రాత్రి ఇనుప రాడ్లతో షెడ్డును నేతాజీ నగర్ అసోసియేషన్ పేరుతో బోర్డును ఏర్పాటు చేసి జెండా దిమ్మెను నిర్మించారు. చర్లపల్లి నాలాను ఆక్రమించి బఫర్ జోన్‌లో జరు పుతున్న ఆక్రమణల ను తొలగించి బాధ్యు లైన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్‌కు చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ కుటుంబాల పక్షాన విజ్ఞప్తి చేశారు.



కేసీఆర్, కేటీఆర్‌లకు ధన్యవాదాలు

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ విప్‌గా తనను ప్రకటించినందున రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ హృదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. అలాగే, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తన హృదయపూర్వక కతజ్ఞతలు అన్నారు. పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తానని తెలిపారు. అలాగే, పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కషి చేస్తానని ఆయన తెలిపారు.

భూ సేకరణ పురోగతిపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజీవ్ రహదారి (ఎస్‌హెచ్-01) ఓఆర్ఆర్ వద్ద, పారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం భూసేకరణ పురోగతిపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్‌అండ్ఆర్ అర్హత జాబితా, ఎస్డీఆర్, ఎంజాయ్‌మెంట్ సర్వే తయారీ గురించి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా భూ సేకరణ అధికారి శంకర్ కుమార్, శామీర్‌పేట, అల్వాల్ తహశీల్దార్లు యాదగిరి రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ నివారణకు 'ఎన్‌పీసీడీసీఎస్' అమలు

- డీఎంఅండ్‌హెచ్ఓ రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ సమావేశ మందిరంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్వస్తవ క్యాన్సర్ కేర్ మద్దతు అందించింది. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఎన్‌పీసీడీసీఎస్ (నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షివ్ అండ్ కంట్రోల్ ఆఫ్ క్యాన్సర్, డయాబెటీస్, కార్డియోవ్యాక్యులర్ డిసీస్ అండ్ స్ట్రోక్)ను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖం, క్యాన్సర్ల స్క్రీనింగ్ ఎన్‌పీసీడీసీఎల్‌లో కీలక భాగమని తెలిపారు. క్యాన్సర్ నియంత్రణలో స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, నిర్వహణ, తగిన ఆరోగ్య సంస్థలకు రెఫరల్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో ఎన్‌పీసీడీసీఎస్ అండ్ ఆరోగ్య మహిళా కార్యక్రమాలు ప్రతి మంగళవారం జిల్లా వ్యాప్తంగా 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 38 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 117 బస్తీ దవాఖానాలు, 70 పల్లె దవాఖానాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్యాన్సర్ పరిశోధన, నివారణ మార్గాలు, టీకాలపై పలువురు నిపుణులు విలువైన సూచనలు ఇచ్చారు. క్యాన్సర్ నుంచి కోలుకున్న సర్వైవర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, సాధారణ ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సాహించాలన్నది అత్యవసరం అన్నారు. ఈ లక్ష్యాన్ని గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సమర్థవంతంగా అమలు చేయగలరని తెలిపారు. తదుపరి సీడీఎఫ్‌డీ కార్యాలయం నుంచి ఉప్పల్ ఎక్స్ రోడ్డు వరకు క్యాన్సర్ అవేర్నెస్ వాక్ నిర్వహించి మానవహారం చేసి ప్రజలకు అవగాహన కలిగేలా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఐసీ-సీడీఎఫ్‌డీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉల్లాస్ కోల్తూర్ సీతారాం, స్వస్తవ క్యాన్సర్ కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.చతుర్వేది, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రామచంద్ర మూర్తి, కీసర, మల్కాజిగిరి డివిజన్ల డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓలు డాక్టర్ సత్యవతి, డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, ఉప్పల్ పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ శౌషీల్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు.. నిర్మాణ వ్యర్థాలకు నిలయాలు

- విచ్చలవిడిగా రాత్రి వేళల్లో వాహనాలు...
- అక్రమంగా తరలింపు
- ఎక్కడ చూసినా వ్యర్థాల గుట్టలు.. అడుగడుగునా చెత్త కుప్పలు
- పట్టించుకోని రెవెన్యూ అధికార గణం



నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వ స్థలాలను ప్రజా సంక్షేమం కోసం కాపాడుతూ వస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని డంపింగ్ యార్డులా వాడుకుంటున్నారు. అర్ధరాత్రి చుట్టుపక్కల ప్రాంతాలనుంచి వ్యర్థాలను తీసుకువచ్చి ఖాళీ స్థలంలో వేస్తుండగా, కొన్ని సార్లు దర్జాగా ట్రాక్టర్లు టిప్పర్లలో తీసుకువచ్చి డంపింగ్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలమే కదా అని పరిసర ప్రాంతాల వాసులు కూడా పట్టించుకోవడం లేదు. దీన్ని అడ్డుకోవాల్సిన శాఖల అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. ఎవరూ పట్టించుకోవడంలేదని వ్యర్థాలను తరలించేవారు మరింత దర్జాగా తీసుకువచ్చి ఇక్కడ పోసి వెళుతున్నారు. కూకట్‌పల్లి మండల పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ ప్రాంతంలో 47వ సర్వే నెంబరు స్థలాల్లో రహదారిపైనే డంపింగ్ చేస్తున్నారు.

దూర ప్రాంతాల నుంచి చాలా మంది వస్తుండడంతో ఇండ్ల అద్దెలకు రెక్కలు వచ్చాయి. ఈ ప్రాంతంలో ఉన్న ఇండ్ల యాజమానులు, భవన నిర్మాణదారులు చిన్నచిన్న ఇండ్లను కూల్చి వేసి బహుళ అంతస్తులను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో వెలువడిన భవన నిర్మాణ వ్యర్థాలను సర్వే నంబర్ 47లోని స్థలాల్లో పోస్తున్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని బోర్డులు పెట్టినా సదరు నిర్మాణదారుల అలవాటు మారడం లేదు. నిర్మాణ వ్యర్థాలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాల్సి ఉన్నా తరలింపు ఖర్చులు మిగుల్చుకునేందుకు ఇలా ప్రభుత్వ స్థలాల్లో నింపేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సిబ్బంది పర్యవేక్షణ మరిచారు.. నిబంధనలకు నీళ్లొదిలారు

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రహదారుల వెంబడి నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. పలు వీధుల్లో గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. నిబంధనల ప్రకారం పారి శుధ్య పర్యవేక్షణ అధికారులు ప్రతి రోజూ తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి.. వ్యర్థాల తొలగింపు చర్యలను పర్యవేక్షిం చాలి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా... దిగువ స్థాయి సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణకు తరచూ నీళ్లొదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ పరిధి ఫతేనగర్, బాలానగర్, దీనదయాళ్ నగర్, రైల్వే స్టేషన్ తదితర కాలనీలల్లో ఈ సమస్య నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో స్థానికులు రాకపోకలకు సైతం సమస్యలు ఎదురవుతున్నాయి. పలువురు వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. రోజుల తరబడి.. పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారడంతో స్థానికులకు సమస్యలు తప్పడం లేదు. పలు కాలనీలలో పారిశుధ్య వ్యర్థాల తొలగింపు సక్రమంగా సాగడం లేదు. ఇండ్ల నుంచి చెత్తను స్వచ్ఛ రిక్షా కార్మికులు సేకరించి ఆయా సర్కిళ్ల పరిధిలో నిర్దేశిత ప్రాంతాల్లో డంప్ చేస్తున్నారు. ఆ చెత్తను ట్రక్కుల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించాల్సి ఉంటుంది. జీహెచ్ఎంసీ సర్కిల్ పారిశుధ్య అధికారులు ఆ ప్రక్రియ సక్రమంగా సాగుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలి. వ్యర్థాలు తొలగించని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలి. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో.. రోజుల తరబడి చెత్తాచెదారం పేరుకుపోయి ఇతర కాలనీల సమీపంలో వ్యర్థాలు వీధుల్లో కనిపిస్తున్నాయి. **ఈ విషయమై పారిశుధ్య పర్యవేక్షకుల దృష్టికి తీసుకెళ్లగా రహదారుల పక్కన పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలతో పాటు చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.**



మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్‌లో స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, అధికారులుతో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతంనగర్ ముస్లిం శ్మశాన వాటిక వద్ద సీసీ రోడ్లు ఏర్పాటు, హిందూ శ్మశాన వాటిక పరిధిలో మిగిలిన పనులు, ఎస్సీ శ్మశాన వాటికలో బోర్ ఏర్పాటు, కాంపౌండ్ వాల్, మొక్కలు ఏర్పాటు, అదేవిధంగా పార్థి బస్తీ (పిట్టల బస్తి) శ్మశాన వాటికలో దహన వాటిక (బర్నింగ్) ప్లాట్ ఫామ్, బోర్, రోడ్డు ఏర్పాటు అలాగే శ్మశాన వాటికల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి బోర్ వెల్ ఏర్పాటు చేయాలని స్థానికులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతంనగర్ పరిసర బస్తీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజల మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్మశాన వాటికలు, అభివద్ధి కోసం పనులను ప్రారంభించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిని ఆపేశారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలకు మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, బస్తీలలో ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, సీనియర్ నేత అంబటి శ్రీనివాస్, కూతాడి రాములు, సుదర్శన్ రెడ్డి, కన్నయ్య, కంచి మహేందర్, కంచి స్వామి, దత్తా రావు, శశి, సలావుద్దీన్, గౌస్, రాము, కీర్తి, రాజ్ కుమార్, సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువు సుందరీకరణ తుది దశలో ఉంది

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సంరక్షణ,అభివృద్ధి పను లు తుది దశలో ఉన్నాయని పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే గాంధీ అరెకపూడి గాంధీ తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. గుర్రపు డెక్క మళ్ళీ రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా చెరువు సుందరీకరణలో భాగంగా, చెరువు కట్ట పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే, మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడతామని తెలిపారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం, చెరువు అలుగు నిర్మాణం, చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని చెప్పారు. అభివద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఎల్లమ్మ చెరువును సుందరవనంగా, శోభితవర్ణంగా తీర్చిదిద్దుతామని, అదేవిధంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని తెలియచేశారు. అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్

- 10 నుంచి 17వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- 25న పోలింగ్

నవతెలంగాణ -సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. 01.02.2025తో కూడిన ఎన్నికల నోటీసును జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి జారీ చేశారు. దాంతో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను కార్పొరేటర్లు ఎన్నుకోనున్నారు. బల్దియా పరిధిలో మొత్తం 150 కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు(16.02.2025న వచ్చే ప్రభుత్వ సెలవుదినం (ఆదివారం) మినహా) ప్రతి రోజూ ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు అధికారులు. ఇక, 18వ తేదీన నమోదైన నామినేషన్ల స్క్రూటినీ చేయనున్నారు. ఆ స్క్రూటినీ తరువాత 21 తేదీ వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. అయితే, 25వ తేదీన జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ చేసి రిజల్ట్స్ ప్రకటిస్తారు.



ఆస్తి పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలి

- దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని ప్రజలందరూ మున్సిపల్ టాక్స్ ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి సకాలంలో బిల్ కలెక్టర్లకు చెల్లించి మున్సిపల్ అభివద్ధికి తోడ్పడాలని ఎన్ వెంకటేశ్వర్ నాయక్ కోరారు. మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 శాతం ఆస్తిపన్ను వసూలు చేయడం లక్ష్యంగా పనిచేయాలని, అదేవిధంగా అండర్ అసెస్మెంట్ అన్ అసెస్మెంట్ గుర్తించి వెంటనే ఆస్తి పన్ను విధించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల వరకు టాక్స్ కలెక్షన్ ఫీల్డ్‌లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ జి. ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య ,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్స్ ఎదుట తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా మున్సిపల్ సంఘం యూనియన్ అధ్యక్షులు హరినాథ్‌రావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనంతో బతికెళ్లదీస్తున్నారన్నారు. వాళ్లకు అందవలసిన వసతులు పనిముట్లు ఏవి అందించకుండా కాంట్రాక్టు ఏజెన్సీలు, అధికారులు మున్సిపల్ పారిశుధ్య కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ.. వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ.. విధులను నిర్వహించే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు 8 గంటలు పని దినాన్ని అమలు చేయాలన్నారు. ఆదివారం, పండుగలకు సెలవులు ఇవ్వాలని కోరారు. కార్మికులకు రెయిన్ కోట్లు, స్వెట్టర్లు , సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె ఇతర రక్షణ సామాగ్రి అందజేయాలన్నారు. మతి చెందిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులనే నియమించాలన్నారు. గత ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ కార్మికులను ఏనాడు పట్టించుకోలేదన్నారు. సరైన పనికి సరైన వేతనం ఇవ్వకుండా వారికి అందవలసిన వాటిని అందించకుండా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఈ హీనంగా మున్సిపల్ కార్మికులను చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని... అంతవరకు రూ.26వేల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ సంఘం కార్యదర్శి శ్రీను, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

ఆశావర్కర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని మంగళవారం ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.ఆశా వర్కర్లకు ఎలాంటి ఇబ్బందలు వచ్చినా అన్ని విధాలాగా అండగా ఉంటానని హామీనిచ్చారు. అదేవిధంగా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్యం, విద్యను అందించడంలో వ్యాధులను గుర్తించి చికిత్స అందించడంలో సహాయ పడతారని తెలిపారు. అంతే కాకుండా కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆశా వర్కర్లు అందించిన సేవలు మరపురానివని కొనియాడారు. ఈ నేపథ్యంలో డివిజన్ల పరిధిలోని గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేలా ఆశా వర్కర్లు మరింత కృషి చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆశా వర్కర్లు పలువురు వారి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటికి స్పందించిన కార్పొరేటర్.. ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఆరోగ్య కేంద్ర ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇన్‌చార్జి డాక్టర్ పోటు వినోద్, సూపర్ వైజర్లు యామిని, స్వరూప, పప్పమ్మ, రవికుమార్ మరియు బాలానగర్ మండల పరిధిలోని సంబంధించిన ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు హాజరయ్యారు.

ఎట్టకేలకు గిరినగర్ ప్రధాన రహదారికి మోక్షం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో డ్రయినేజీ పైపులైన్ల కోసం తవ్విన గుంతలు ప్రధాన రహదారి మధ్యలో అసంపూర్తిగా ఉండడంతో గత సంవత్సరన్నర కాలంగా రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు కూడా జరిగాయి. ఎన్నోసార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చినా అటు అధికారులు,ఇటు ప్రజాప్రతినిధులు నిధులు మంజూరు కాలేదని చెప్పేవారని స్థానికులు తెలిపారు.ప్రధాన రహదారి కావడంతో ఉదయం సాయంత్రం వేళల్లో ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని స్థానికులు వాపోయారు. దీనికి తోడు ఇండ్ల ముందరే ద్విచక్ర వాహనాలు,కార్లు,ఆటోలు నిలుపుచేయడంతో వాహనదారుల, పాదాచారుల పాట్లు వర్ణనాతీతమన్నారు ఏది ఏమైనా రోడ్డు పనులకు మంగళవారం శ్రీకారం చుట్టడంతో స్థానిక బస్తీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చేయాలని పనులు వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఏఈ.స్వాతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ కిషోర్, కాంట్రాక్టర్ లు రోడ్డు స్థలాన్ని పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్‌లో తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు ఆయనకు ఆహ్వానాల ను అందజేశారు. ఆయన ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో మన ప్రభు త్వం దూసుకెళ్తున్నదాన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తూ రాస్తారోకో నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, నిర్మల సీతారామన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర బడ్జెట్ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులపై ప్రతి వేదిక మీద బీజేపీ తీరును ఎండగడతామన్నారు. తెలంగాణ ప్రజలు రానున్న ప్రతి ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(శ్రీవారి)ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 54 వ బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల మధ్య స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కష్ణమాచార్యులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ మేడ్చల్ జిల్లా (రూరల్) నూతనఅధ్యక్షుడిగా బుద్ధి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బౌరంపేట మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా లోని పార్టీ కార్యాలయం వద్ద పలువురు కార్యకర్తలతో కలిసి బుద్ధి శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పురోభివద్ధికి ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్




కాశీ విశ్వనాథ్‌ని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మహా కుంభమేళలో శ్రీనివాస్ గుప్త తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తర్వాత కాశీని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ -నాగోల్

పోక్సో కేసులో నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-హయత్‌నగర్



మైనర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఓ నిందితుడికి 3సంవత్సరాల జైలు శిక్ష పడింది. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..మన్సూరాబాద్, సాయి సప్తగిరి కాలనీలో నివాసం ఉంటున్న మొహమ్మద్ షాహబాజ్...ఇతని స్వస్థలం బీహార్. 2019లో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అరబిక్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ మైనర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు 5వేల రూపాయల జరిమానా విధించింది. బాధిత బాలికకు రూ.1,00,000 ఇస్తున్నట్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత పేర్కొన్నారు.

ఎస్సీల వర్గీకరణ అమలు చేయొద్దు



బేర బాలకిషన్

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎస్సీల వర్గీకరణను అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక ప్రస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా కాకుండా.. రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీలను వర్గీకరించాలని ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్, విహెచ్‌పిలు దేశంలో ఎస్సీలకు ఉన్న రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచనలో ఉన్నాయని ఆరోపించారు. ఈ కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలి కాకూడదని అన్నారు. నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితుల మీద ప్రేమ ఉంటే ఇప్పుడున్న 15% నుండి 20 శాతానికి పెంచాలి అన్నారు. దళితులలో బాగా వెనుకబడి ఉన్న సంచార జాతులు బైండ్ల నేతకాని బ్యాగర, కాటికాపరి ఇలాంటి కులాలకు అదనపు రిజర్వేషన్ కల్పించాలని సూచించారు.

మనువాదుల చేతిలో కీలుబొమ్మ మందకృష్ణ..

మనువాదుల చేతిలో కీలుబొమ్మ అయిన మందకృష్ణ మాటలు ముఖ్యమంత్రి నమ్మకూడదని అన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, బీజేపీ బలపడడానికి మందకృష్ణ కృషి చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. లక్ష డప్పులు-వెయ్యి గొంతులు అని మందకృష్ణ చెబితే.. మాలలు మా కులవృత్తులైన కావలికారుల దగ్గర ఉండే గుతుప కట్టెలు, స్మశానంలో బొందల దువ్వే గడ్డపారలు, పారలు గంపలతో లక్ష కాదు ఐదు లక్షల మందితో ప్రదర్శన నిర్వహిస్తామని అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి ఇస్తారా అని ప్రశ్నించారు. మనువాదులు ఆడుతున్న నాటకాలను ముఖ్యమంత్రి తెలుసుకోవాలని కోరారు. ఎస్సీల సమస్య పరిష్కారం కావాలంటే మాల, మాదిగ మేధావులతో చర్చలు పెట్టి పరిష్కారం చేయాలని కోరారు. ఒకవేళ మొండిగా వర్గీకరణ చేస్తే తెలంగాణలో ఉన్న 50 లక్షల మంది మాలలు చలో హైదరాబాద్ పిలుపునిచ్చి మా తడాఖా చూపిస్తామని బాలకిషన్ హెచ్చరించారు.

చవాన్ ఆస్పత్రిలో
తక్కువ ఫీజుతో వైద్య పరీక్షలు

- క్యాన్సర్ వ్యాధిని సరైన సమయంలో గుర్తించకపోవడంతో ఇబ్బందులు
- ప్రజలకు క్యాన్సర్‌పై సరైన అవగాహన కల్పించాలి
- చవాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

చవాన్ ఆస్పత్రిలో క్యాన్సర్ రోగులకు తక్కువ ఫీజుతో వైద్య పరీక్షలు నిర్వహించి.. వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందని చవాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ చవాన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ సమీపంలోని సాయి నగర్ కాలనీ ఆర్‌సిఐ రోడ్డు పక్కన ఉన్న చవాన్ ఆస్పత్రిలో జాతీయ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్యాన్సర్ రోగ వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ చవాన్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఎంతో మంది క్యాన్సర్ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్టు అయితే తక్కువ ఖర్చులతో వైద్య పరిక్షలు నిర్వహించి.. త్వరగా రోగుల ప్రాణాలను కాపాడడం జరుగుతుందని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన క్యాన్సర్ తీవ్ర స్థాయికి చేరిన తరువాత ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. క్యాన్సర్‌లో ఎన్నో రకాలు ఉన్నాయని, వాటి గురించి నియంత్రణ పద్ధతులు తమ ఆస్పత్రిలో ఉన్నాయని, అనేక మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్‌లో లంగ్స్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్ తదితర వ్యాధులు ఉన్నాయని, అందులో ఎక్కువ మంది మహిళలు క్యాన్సర్ బారినపడి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 40సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా మొదట స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మెమోగ్రాం చేయించుకోవాలని సూచించారు. మా ఆస్పత్రిలో క్యాన్సర్ నివారణకు కోసం ప్రత్యేక వైద్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో క్యాన్సర్ రోగులను గుర్తించి నివారణ కోసం మెమోటెస్టు, ప్యాన్సిమో టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు.

క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వారం రోజుల పాటు తమ ఆస్పత్రిలో 500రూపాయలకే క్యాన్సర్ రోగులకు చికిత్స నిర్వహించటంతో పాటు తక్కువ ఫీజుతో రోగులకు సేవ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు భాగ్యలక్ష్మి చవాన్, వినయ్ చవాన్, గాయిత్రి చవాన్ తదితరులు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్





నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్‌నగర్ డివిజన్ డిఆర్‌డిఎల్ రోడ్డు సాయిబాబా ఆలయం వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్, ఎస్ఐ సత్యనారాయణ, వెంకటప్పలు మాట్లాడుతూ..సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డ్రైవ్లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గూడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి, జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైన, రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ.2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న
బాలుడిని ఆదుకుంటానన్న చిలుక



నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన కొడుకును ఆదుకోవాలని కోరుతూ బాధిత బాలుడి తండ్రి.. సామాజిక సేవకులు, యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డిని మంగళవారం ఆర్కేపురం డివిజన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి బాధను వివరించాడు. ఎన్టీఆర్ నగర్‌లో నివసించే షేక్ అజీజ్ ఎనిమిది సంవత్సరాల కుమారుడు షేక్ అబూబ్ బరాక్ సిద్దిఖీ జనవరి 23వ తేదీన పతంగి ఎగురవేస్తున్న క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు.

షేక్ అబూబ్ బరాక్ సిద్ధిఖీ ప్రస్తుతం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. పండ్ల మార్కెట్‌లో దినసరి కూలీగా పని చేసే అజీజ్ కు రెక్కాడితే గాని డొక్కాడని జీవితం. దీంతో స్థానిక కాంగ్రెస్ నేత ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ శ్రీశైలం ఈ విషయాన్ని చిలుక ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై తీవ్రంగా స్పందించిన ఉపేందర్ రెడ్డి..మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కూడా వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి శాఖాపరంగా న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖతో పాటు తనవంతుగా కూడా బాధిత బాలుడి వైద్య ఖర్చులకు తన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ కులగణనపై టీజీవో రాష్ట్ర కార్యదర్శి హర్షం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి టీజీవో అసోసియేషన్ ధన్యావాదాలు తెలిపింది. బీసీల రిపోర్టు తయారు చేసి దాన్ని ప్రభుత్వానికి అందజేసిన బీసీ కమిషన్‌కు సైతం కృతజ్ఞతలు చెప్పింది. కులగణన నిర్వహించడం మంచి నిర్ణయమని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ. సత్యనారాయణ పేర్నొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, చంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు కమిషన్ చైర్మెన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మిలను కలిసి కృతజ్ఞతలు చెప్పారు.



మగ్దూం మొహియుద్దీన్ 117వ జయంతి



నవతెలంగాణ-హయత్‌నగర్

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కవి, కార్మిక వర్గ విప్లవకారుడు కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్ 117వ జయంతిని సీపీఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మగ్దూం మొహియుద్దీన్ కేవలం కవి మాత్రమే కాకుండా, తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా గుర్తింపుపొందారని చెప్పారు. ఆయన కవిత్వం విప్లవోద్యమానికి మార్గదర్శనంగా నిలిచిందన్నారు. మొహియుద్దీన్ జీవిత సాధనలను స్మరించుకుంటూ, ఆయన స్ఫూర్తిని తీసుకుని సామాజిక న్యాయం కోసం పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. మొహియుద్దీన్ కవితలు, పోరాటాలు ఈనాటి సమాజంలో కూడా ప్రస్తుతం ఉన్నాయని, వాటిని అనుసరించి నేటి సమాజంలోనూ మగ్దూం ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ, మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, మండల ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు చెంది వెంకట్, గోల్కొండ నాగరాజు, కార్యనిర్వహణ అధ్యక్షులు మందుల కృష్ణ, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి ఇరుగు జ్యోతి, మండల కార్యవర్గ సభ్యులు శ్రీదర్ రెడ్డి, రాములు, అరుణ, సౌజన్య, సుమతి, అలివేణి, యమున వివిధ శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



నవతెలంగాణ-కొత్తపేట

గుండెపోటుతో ఓ ఆటో డ్రైవర్ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామం చెందిన దొనకొండ ఉపేందర్(32)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొంతకాలంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని చైతన్యపురిలో ఉపేందర్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈరోజు ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో పండ్ల మార్కెట్ వెనుక నుండి ప్యాసింజర్‌ని ఎక్కించుకొని వెళ్తుండగా ఒక్కసారిగా ఆటోను కరెంటు స్తంభానికి ఢీ కొట్టి.. కుప్పకూలిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే 108కు ఫోన్ చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తర్వాత మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే విజయవంతమైన సందర్భంగా కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌కు యాదవ ఐక్య వేదిక తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యల్లావుల చక్రధర్‌యాదవ్, ఎంబీ కృష్ణ యాదవ్, బొయిని మహేందర్ యాదవ్, బొట్ట మధు యాదవ్, బొల్లబోయిన శ్రీనివాస్ యాదవ్, జంగాల శంకర్ యాదవ్, బోలబోయిన ప్రవీణ్ యాదవ్, ఉప్మెలా దయానంద్ యాదవ్, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.



'ఓనస్' ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ - చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ పార్క్‌లో మంగళవారం ఓనస్ రోబోటిక్ హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ సహకారం వైద్యుల నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డాక్టర్ శేఖర్, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ సుశీల్, సోనీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ మాట్లాడుతూ ఓనస్ ఆస్పత్రి ఎండి డాక్టర్ బాలరాజు నాయుడు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. సుమారు 245 మందికి ఆరోగ్య పరీక్షలు చేసినట్టు పేర్కొన్నారు. తర్వాత మందులు పంపిణీ చేసినట్టు చెప్పారు. స్థానిక ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచినంచారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాలనీలకు విద్యుత్ లైట్లు మంజూరు



కార్పొరేటర్ సుజాత నాయక్

నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలకు విద్యుత్ లైట్లు మంజూరు అయినట్టు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్పొరేటర్ మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌తోపాటు వివిధ కాలనీల్లో విద్యుత్ లైట్లను బిగిస్తున్నట్టు తెలిపారు. ప్రతి కాలనీలో వెలుగులు ఉండే విధంగా సుమారు వందలైట్లను మంజూరు చేయించినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో హైమాస్ట్ లైట్లు కూడా మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కృష్ణా గౌడ్, గంధం శ్రీను, మమత, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్ అభివృద్ధే లక్ష్యం

కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో జీహెచ్ఎంసీ నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, అధికారులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మిగిలి ఉన్న మిగతా రోడ్లను సైతం త్వరలో నిర్మించనున్నట్లు తెలిపారు.

కాలనీలో ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపనలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్ రెడ్డి, కాంతారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాము, మమతా మల్లేష్ గౌడ్, మురళి, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి గోల్డ్ గార్డెన్ సర్టిఫికేట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ల్యాండ్ స్కేప్ గార్డెన్ విభాగంలో ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి గోల్డ్ గార్డెన్ సర్టిఫికేట్ వరించింది. ల్యాండ్ స్కేప్ అభివృద్ధి చేసిన ప్రభుత్వ కార్యాలయాలకు ఉద్యానవన శాఖ గోల్డ్ గార్డెన్ సర్టిఫికేట్ అందజేస్తుంది. అందులో భాగంగా మంగళవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు.

'మాదిగల పెద్దన్న రేవంత్ అన్న'



నవతెలంగాణ-ఓయూ

ఓయూలోని పలువురు విద్యార్థులు మంగళవారం రాత్రి ఘనంగా ఎస్సీ వర్గీకరణ సంబురాలు నిర్వహించారు. 30 ఏండ్ల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అని పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి, భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసిన మాదిగల పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్యమాన్ని నడిపిన పెద్దలందరికీ ధన్యవాదాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడంమే లక్ష్యంగా ముందుకు పోవాలని కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ కోరారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాములు, పల్లె అర్జున్, పార్థు, సందీప్, శివ, సంతోష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ సహకారంతో ముందుకు..



జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విక్రమ్, శ్రీనివాస్ - మారం జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్‌కు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ , జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ మారం జగదీశ్వర్ నాయకత్వంలో డాక్టర్ ముజీబ్, కస్తూరి వెంకట్ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ అభివృద్ధికి కృషి జరుగుతుందనీ, జిల్లా యూనియన్ తరపున వారికి పూర్తి సహకారమందిస్తామన్నారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అందరి సహకారంతో యూనియన్‌ను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామనీ, సమిష్టిగా పనిచేసి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఆదిభట్ల నారాయణదాసు హరికథ వారసత్వం కొనసాగాలి



జస్టిస్ భవానీ ప్రసాద్

నవతెలంగాణ-కల్చరల్

హరి కథ ప్రక్రియను ఉన్నత స్థాయిలో నిలిపిన ఆదిభట్ల నారాయణదాసు హరికథ వారసత్వం కొనసాగాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంథి భవానీ ప్రసాద్ అన్నారు. హరికథా కళా సంపదను భావితరాలకు అందించే ప్రయత్నంలో రమణాచారి చేస్తున్న కృషి అభినందనీయం అని అయన పేర్కొన్నారు. నల్లకుంటలోని శంకరమఠం ప్రాంగణంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణ జన్మదిన సందర్భంలో జరుగుతున్న హరికథ సప్తాహంలో భాగంగా డాక్టర్ వై. వెంకటేశ్వర్లు భాగవతార్ (తిరుపతి) శ్రీనివాస కల్యాణం హరికథను మనోరంజకంగా నాట్యం నటన గానంతో చెప్పి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ గత కాలం లో హరి కథకులకు గొప్ప గౌరవం గుర్తింపు వుండేది అని గుర్తు చేసుకున్నారు కేంద్ర సాహిత్య అకాడమీ బాల రచన పురస్కార గ్రహీత దాసరి వెంకట రమణ పారిశ్రామిక వేత్త రామ ప్రభాకర్ డాక్టర్ కేవీ రమణ పాల్గొన్న సభకు కిన్నెర రఘురాం స్వాగతం పలుకగా సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

అంజలి నాట్యలయ వార్షిక వేడుకలు చూడ ముచ్చట



నవతెలంగాణ-కల్చరల్

రవీంద్ర భారతి ప్రధాన వేదికపై అంజలి నాట్య ఆలయం పదమూడవ వార్షిక వేడుకలు హంసాంజలి చారిటబుల్ ట్రస్ట్ ద్వితీయ వార్షిక వేడుకలు సంయుక్తంగా మంగళ వారం జరిగాయి నాట్య గురువు హంస వేణి శిష్య బందం భరత నాట్యం కూచిపూడి ఇతర శాస్త్రీయ నత్యలతో పాటు జానపద నవ్య ఆధునిక నత్యాలను చూడ ముచ్చటగా ప్రదర్శించి ప్రేక్షకులకు కను విందు చేశారు. సుమారు వంద మంది పైగా శిష్య బృందం ప్రదర్శనలో పాల్గొన్నారు. పోలీస్ ఉన్నత అధికారి రామదాసు తేజావత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలలోని ఆసక్తి గమనించి వారికి ఏ కళపై మక్కువ ఉన్నదో తెలుసుకుని దానిలో శిక్షణ ఇప్పిస్తే భవిష్యత్‌లో గొప్ప కళాకారులుగా తయారు కాగలరు అన్నారు. నాట్య గురువు హంసవేణి తమ శిష్యులకు మంచి శిక్షణ ఇచ్చారని ప్రశంసించారు. నవీన్ యాదవ్ పాలడుగు రామకృష్ణ చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో భిన్న కోణాలు హృది స్వప్నం



ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

పీడిత తాడిత ప్రజల హృదయాల్లో జనించే విప్లవ శంఖారావం, వేధింపులకు గురి అవుతున్న స్త్రీల కన్నీటి నుండి పుట్టిన నిప్పు కణిక,ప్రేమ హృదయాల్లో తియ్యటి మంటల రేపే వెన్నెల ఇలా సమాజం లోని భిన్న కోణాలు దర్శించి పద్మావతి హది స్వప్నం కవితలు రాశారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై కందాల పద్మావతి రచించిన హది స్వప్నం సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. పద్మావతి కవితలలో మనస్సుకు హత్తుకునే అంశాలు ఉన్నాయని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నలేశ్వరం శంకరం మాట్లాడుతూ హది స్వప్నం పద్మావతి మానవీయ జీవ స్వరం అని తపన వున్న కవయిత్రి అన్నారు. రాసే అంశం పై స్పష్టత సౌదర్యం ఆగ్రహం కల గలసి వున్నాయి అని అభినందించారు. సాహితీ వేత్త కె విజయ భాస్కర్ అధ్యక్షత వహించిన సభలో డాక్టర్ సాయి కుమార్ డాక్టర్ ప్రదీప్, కమలా కర్‌దచీశీఅవగరెడ్డి. గాయని సురేఖ తదితరులు పాల్గొన్నారు.

దళితుల పక్షాన సీఎంకు ధన్యవాదాలు

- దళిత అమరవీరులకు ఈ విజయం అంకితం
- దక్షిణాది జాక్ చైర్మెన్ గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

30 ఏండ్ల దళితుల రిజర్వేషన్స్ కొట్లాటకు ముగింపు పలుకుతూ దేశంలోనే తొలిసారిగా సామాజిక న్యాయన్ని సంచార జాతులకు కూడా దక్కే విధంగా చట్టం తెచ్చినందుకు కోటి మంది దళితుల పక్షాన ధన్యవాదములు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుపుతున్నట్టు దక్షిణాది జాక్ చైర్మన్ ప్రొ.డా. గాలి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం తార్నాకలోని తన కార్యాలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ విజయం ఏ ఒక్కరిది కాదని దళిత ప్రజల పోరాటానిదని దళిత అమరవీరులకు అంకితం చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that I am the owner of Maruthi Desire car bearing vehicle No: TS 09 GG 4220 model 2019 chassis no MA3FJEB1SOOC40501LK milky white car. on 27/12/2024 my car was stolen from the parking near Balkampet Temple by the unknown person/s. I hereby caution general public/Institutions not to get involve in dealing with above mentioned car and whoever involved in the above mentioned stolen car will face legal consequences.

K Chitra Lekha W/o Nagabhushanam
Occ: Employee
R/o 13-6- 454/15/B,
Heera Nagar, Karwan,
Ph:9553355613

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT KHAMMAM.
O.S. No. 1472 OF 2023

Between :
Y. UPENDER REDDY ......Plaintiff
AND
S. YOGESWARA RAO ....Defendant

To,
